www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శుక్రవారం | 01 | మే | 2026 | పేజీలు: 08

## మక్తల్‌ను బిజినెస్
# హబ్‌గా తీర్చిదిద్దుతా
### రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్, అక్షిత ప్రతినిధి :** మక్తల్‌ను బిజినెస్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్ పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కోత్వాల్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా 'ఇందిరమ్మ మైనారిటీ మహిళా ..మిగతా 2లో

## పార్క్‌కు కొత్త
# హంగులు
### ఎన్ జిఓస్ కాలనీ వివేకానంద పార్క్ ని నూతన హంగులతో తీర్చిదిద్దుతా
### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి:** బియన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్‌జీఓస్ కాలనీలో ఉన్న స్వామి వివేకానంద పార్క్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఈ రోజు ఎల్ బి నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వివేకానంద పార్కును సందర్శించారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పార్కులో పర్యటించారు. పార్క్ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను అసోసియేషన్ సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా యోగా షెడ్ నిర్మాణం, అసోసియేషన్ భవనానికి రంగులు వేయడం, టాయిలెట్ల మరమ్మతులు మరియు మహిళల కోసం ప్రత్యేక టాయిలెట్లు,ఓవర్ హెడ్ ట్యాంక్, ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ పునర్నిర్మాణం, ఓపెన్ జిమ్ పునర్నిర్మాణం, మంచినీటి సదుపాయం, నూతన బోర్ కనెక్షన్ కల్పించడం వంటి అంశాలను కోరారు. అదేవిధంగా పార్కులో చెత్త చెదారం పేరుకు పోవడం, కుక్కలు విపరీతంగా సంచరిస్తున్న సమస్యలను ప్రస్తావిస్తూ, కుక్కలు లోపలికి రాకుండా పార్క్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ..మిగతా 2లో





## డే కేర్ సెంటర్‌లో
# వృద్ధులకు సేవలు
### వృద్ధుల ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్య సిబ్బంది పాత్ర కీలకం
### యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి భువనగిరి/ అక్షిత బ్యూరో:** బీబీనగర్ మండల కేంద్రంలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా సెంటర్‌లో అందిస్తున్న సేవలపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.డే కేర్ సెంటర్‌లో ప్రస్తుతం ఎంత మంది వయోవృద్ధులు సేవలు పొందుతున్నారనీ అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు ..మిగతా 2లో

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు
### కలెక్టర్ కుష్బూ గుప్తా

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** మహబూబ్ నగర్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ( డిఎంఎసి ) తొలి సమావేశం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమిటీ చైర్మన్, కలెక్టర్ కుష్బూ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి అక్రిడేషన్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా అర్హులైన జర్నలిస్టులకు జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ ద్వారా అక్రెడిటేషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ..మిగతా 2లో







## మే 10 వరకు స్వీయ గణన
### జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** జనాభా గణన 2017లో భాగంగా మొదటి విడత కార్యక్రమములో భాగంగా మే 30 వరకు తమ ఇంటి వివరాలను స్వీయ గణం ద్వారా నమోదు చేసుకోవచ్చని ఇలెక్టర్ హరిత అన్నారు. గురువారం సమీకృత కట్యరేట్ భవన సముదాయంలో స్వీయ గణన ఉపాది హామీ పథకం నఖిరి విత్తనాలు ..మిగతా 2లో

## పార్క్‌కు కొత్త హంగులు

**మొదటి పేజీ తరువాయి...**

పార్క్ బయట గోడలకు స్టిక్కర్లు అంటించకుండా చూడాలని కోరారు. ఈ సమస్యలపై స్పందించిన సుధీర్ రెడ్డి , వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే టాయిలెట్స్, పార్క్ ఫెన్సింగ్,వాకింగ్ ట్రాక్, నూతన బోర్ కనెక్షన్, తదితరపలు అంశాల మీద సంబంధించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే నూతన యోగ షెడ్డు నిర్మాణం ,కోసం కటిక రెడ్డి అరవింద్ రెడ్డి, ముందుకు రావడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఎన్ రెడ్డి నగర్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, మాధవరం నరసింహారావు, మనోజ్, భాస్కర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంచిరెడ్డి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నారాయణ, జాయింట్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, రవిశంకర్, వీరాస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, అడ్వైజర్స్ మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు జంగారెడ్డి, జంగయ్య, సుధాకర్ రెడ్డి, సభ్యులు తిరుమల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్‌ను బిజినెస్ హబ్‌గా తీర్చిదిద్దుతా

**మొదటి పేజీ తరువాయి...**

శక్తి పథకం'లో భాగంగా 'రేవంతన్న భరోసా' కింద ముస్లిం మైనారిటీ మహిళలకు ఉచితంగా కుట్టు యంత్రాలను మంత్రి పంపిణీ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మైనారిటీ స్కూల్ హాస్టళ్లు తెలంగాణలోనే ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో రెండు వందల కుట్టు యంత్రాలను అందజేశామని తెలిపారు. ప్రతి ఇంటిలో కుట్టు యంత్రం ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మైనారిటీ కుటుంబాల్లో పెళ్లి జరిగితే'షాదీ ముబారక్'పథకం అందిస్తున్నామని,మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. సెట్విన్ సంస్థను మక్తల్‌లో ఏర్పాటు చేశామని, వస్త్రాలు కుట్టేందుకు ప్రత్యేక షెడ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మైనారిటీ సంక్షేమం భాగంగా క్రికెట్ ఆటగాడు సిరాజ్‌కు 400 గజాల ఇంటి స్థలం, డీఎస్పీ ఉద్యోగం,రూ.2 కోట్ల నగదు ప్రభుత్వం ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల కోత్వాల్,మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస, మున్సిపల్ కౌన్సిలర్లు రహీం పటేల్, మంజూర్ ఇలాహి, శ్రీవిద్య,నీల గౌడు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు హుసాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు



**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు. ఈ సమావేశంలో సమాచార శాఖ,సహాయ సంచాలకులు (డిపిఆర్ఓ) శ్రీనివాస్ జర్నలిస్టుల అక్రిడేషన్ ప్రక్రియ, మార్గదర్శకాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేసే విధానం, అర్హతలు, పారదర్శకతపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశం సానుకూల వాతావరణంలో సాగి, తొలి మీటింగ్ విజయవంతంగా పూర్తయ్యింది. అతి త్వరలోనే కమిటీ రెండవ సమావేశం నిర్వహించి, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు కార్డుల జారీ ప్రక్రియపై నిర్ణయాలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కే ఉమామహేశ్వర రావు, ఎండి జాకీ, కే భాస్కర్ రావు, పి రవికుమార్, చింతకాయల వెంకటేష్, యాదిలాల్, భాస్కరాచారి, ఎస్ సతీష్ కుమార్ రెడ్డి, కాటం నాగరాజు గౌడ్, కే విజయ్ పాల్గొన్నారు.

# మే 10 వరకు స్వీయ గణన





**మొదటి పేజీ తరువాయి...**

మందులు, ఇందన కోడత, యాసంగి వరి ధాన్యము కొనుగోలుపై పత్రిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం.డేవిడ్ కాగజ్ నగర్ సెట్ కలెక్టర్ జిల్లా, ఆసిఫాబాద్ ఆర్ డిఓ లోకేశ్వర రావుతో కలిసి కలెక్టర్ హరత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జనగణన మన అభివృద్ధిలో భాగంగా కేంద్రం ఏవిస్తున్న జనాభా గంప 2027 భాగంగా మొదటి విడత లో మే 11 నుండి జూన్ 9 వరకు ఇళ్ళ గణన చేపడుతున్నందున ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటింటికి సందర్శించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేస్తారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమములో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన ద్వారా తమ ఇంటి వివరాలు, 33 అంశాల వివరాలను అల్ లైన్ లో నమోదు చేసుకోవచ్చన్నారు. తరువాత ఎన్యుమరేటరు ఇంటిని సందర్శించినప్పుడు నమోదు చేసిన వివరాలను పరిశీలిస్తారని స్వీయ గణనను సులభంగా నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాలో 994 మంది ఎన్యూమ రేటర్లు 174 మంది సూపర్ వైజర్లు, 1689 హౌస్ లిస్టింగ్ బ్లాక్ లుగా గుర్తించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకంలో పని ప్రదేశాలలో కూలీలకు నీడ, త్రాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకుంటామన్నారు. కూలీలు ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటల వరకు పనిని పూర్తి చేసుకోవాలన్నారు. ఎండ తీవ్రత నుండి రక్షించుకోవలన్నారు. జిల్లాలో పెట్రోల్, డిజిల్ కొరత లేదన్నారు. డిమాండ్ కు తగ్గట్టు సప్లయ్ ఉంచన్నారు. అవసరమైన పుకార్లను నమ్మవద్దన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా రైతులు జాగ్రత్తగా వుండాలన్నారు. నకిలీ పత్తి విత్తనాలు, మందులు కొనుగోలు చేయకూడదన్నారు. అనుమతి లేని విత్తనాలు, మందులు కొనుగోలు చేసిన. విక్రయించిన వారి పై చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు విధానాలు మందులు కొనుగోలు చేసేటప్పుడు ఆన్ లైన్ రశీదులు తీసుకోవాలన్నారు. ఫర్టిలైజర్ షాపుల యజమానులు రైతులకు అవసరమైన మందులు కొనుగోలు ఒత్తిడి చేయకూడదన్నారు. యాసంగి వరి ధాన్యము కొనుగోలు పై పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని 34 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి కొనుగోలు కేంద్రంలో త్రాగు నీరు, నీడా, వెలుతురూ, ఓ ఆర్ ఎస్.. ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎ గ్రేడ్ ధాన్యానికి 3389 సాధారణ రతం ధాన్యానికి 2369 మద్దతు ధర వుందని, సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వుందని కొనుగోలు. రైస్ మిల్లులకు తరలింపు పూర్తిగా డిజిటల్ యాప్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. స్వీయ గణన ఇళ్ళ గణన కార్యక్రమము విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి వెంకటే, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి సంపత్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# డే కేర్ సెంటర్‌లో వృద్ధులకు సేవలు

**మొదటి పేజీ తరువాయి...**

ఆహారం, వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాలను పరిశీలించారు. అలాగే సెంటర్‌లో ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారని, ఆరా తీశారు. వృద్ధులు విశ్రాంతి తీసుకునే గదులను కలెక్టర్ పరిశీలించి, పరిశుభ్రత, సౌకర్యాల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. వృద్ధులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలన్నారు.డే కేర్ సెంటర్‌లో ఉన్న డాక్టర్, మెడికల్ సిబ్బందితో



మాట్లాడి, వృద్ధులకు అందిస్తున్న వైద్య సేవలు, చికిత్స విధానాలపై వివరాలు తెలుసుకున్నారు.

వృద్ధుల ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్య సిబ్బంది పాత్ర కీలకమని, వారికి అవసరమైన అన్ని రకాల చికిత్సలు సమయానికి అందించాలన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# కొండగట్టు అంజన్న దేవాలయానికి అరుదైన గౌరవం!



**జగిత్యాల అక్షితబ్యూరో:** తెలంగాణలోని అత్యంత శక్తివంతమైన పుణ్యక్షేత్రం గా పేరు ఉన్న జగిత్యాల జిల్లా లోని ప్రసిద్ధి చెందిన కొండగట్టు అంజన్న ఆలయానికి అరుదైన గౌరవం దక్కింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతాల విశేషాలను పరిచయం చేస్తూ -నీతిఅయోగ్- రూపొందించిన 'దివ్య భారత్' పుస్తకంలో ఈ క్షేత్రానికి ప్రత్యేక స్థానం లభించడం విశేషం. దేశంలోని పలు రాష్ట్రాల ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యాటక ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలను ఒకే చోట సమగ్రంగా పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ పుస్తకాన్ని రూపొందించారు.

దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు భారతదేశం లోని ముఖ్యమైన దేవాలయాలు, చారిత్రక ప్రదేశాలు, పర్యాటక కేంద్రముల పై అవగాహన కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం. ఈ నేపథ్యంలో, జగిత్యాల జిల్లా లోని కొండగట్టు అంజన్న ఆలయం ఎంపిక కావడం ప్రాంతీయంగా గర్వకారణంగా మారింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనేక ప్రాచీన, ప్రసిద్ధ ఆలయాలు ఉన్నప్పటికీ, వాటిలో కేవలం కొండగట్టు అంజన్న ఆలయానికే "దివ్య భారత్" పుస్తకంలో చోటు దక్కడం ప్రత్యేకతగా నిలిచింది.

ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు దర్శించుకునే ఈ ఆలయం తన ఆధ్యాత్మిక మహిమతో పాటు సహజ సిద్ధమైన కొండల మధ్య ఉన్న అందమైన పరిసరాల తో కూడా పర్యాటకు లను ఆకర్షిస్తుంది. హనుమాన్ స్వామికి అంకితమైన ఈ క్షేత్రం భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది.

స్థానిక ప్రజలు, భక్తులు ఈ గుర్తింపును ఆనందం తో స్వాగతిస్తూ, ఆలయానికి దేశ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఈ గౌరవంతో కొండగట్టు అంజన్న క్షేత్రం దేశ పర్యాటక పటంలో మరింత ప్రాముఖ్యతను సంపాదించుకుంది

# పదవ తరగతి పరిక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో సిద్ధార్థ విద్యా సంస్థల ప్రభంజనం




**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల పట్టణంలోని సిద్ధార్థ విద్యాసంస్థలు మరోసారి తమ ప్రతిభను చాటుకుంటూ పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో అద్భుత విజయాన్ని సాధించాయి.

2026 ఏప్రిల్ 29 బుధవారం రోజున విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 591, 590 మార్కులతో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. అదే విధంగా 591,590 తో పాటు 580 పైన 21 మంది విద్యార్థులు, 570 పైన 63 విద్యార్థులు, 550 పైన 149 విద్యార్థులు, 500 పైన 324 విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి సంస్థకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారు. అదే విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీ, మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, సూర్య గ్లోబల్ స్కూల్ యాజమాన్యాలు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బోయినపల్లి శ్రీధర్ రావు, బియ్యాల హరిచరణ్ రావు, రజిత, మౌనిక హరిచరణ్ రావు, సుమన్, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంగల పట్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి**

**ఎస్పై జి అజయ్ కుమార్**




**నడిగూడెం, అక్షిత న్యూస్:** వేసవికాలంలో ఎక్కువగా దొంగలు దొంగతనాలు పాల్పడతారని రైతులు పొలాల్లోని బావుల వద్ద మోటర్లు విద్యుత్ వైర్లు పైపులు ఉంచకుండా ఇంటి వద్ద భద్రపరచుకోవాలని సూచించారు.రైతులు తమ పశువుల పట్ల జాగ్రత్త గా ఉండాలని, ఎండ కాలం లో పశువుల దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నది. సరదాగా ఈత కోసం బావులు చెరువులు కాలువల వద్దకు పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు జాగ్రత్తగా వహించాలని దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అజయ్ కుమార్ తెలిపారు.

# ఎస్ఎస్సి పరీక్షలలో జగిత్యాల జిల్లాకు రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానం



**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల జిల్లా లో గత నెల మార్చి 13 నుంచి ఏప్రిల్ 15 వరకు నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో జగిత్యాల జిల్లా అద్భుత విజయంతో 98.87%తో రాష్ట్రంలోనే 4వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూలి జిల్లా మొత్తంగా 12687 మంది విద్యార్థులకు గాను 12544 మంది విద్యార్థులు అద్భుతంగా విజయాన్ని సాధించారని, గతంలో నాలుగవ స్థానం మరియు ఇప్పుడు కూడా అదే స్థానాన్ని నిలుపుకోవడం ఇట్టి విజయానికి కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, వివిధ మండలాల విద్యాధికారులను , పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇదే స్ఫూర్తిని మునుముందు కొనసాగించాలని ఆకాంక్షించినారు. ఈ విజయానికి విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకం, తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణమని తెలిపారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో విజయాలు సాధించి జిల్లాకు మరింత మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి.రాజ గౌడ్, జిల్లా విద్యాధికారి కె.రాము, వీజూ లు, జిల్లా కోఆర్డినేటర్లు, విద్యా శాఖ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.





**జగిత్యాల అక్షిత బ్యూరో:** జగిత్యాల పట్టణ శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం లో శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన వేణుగోపాలస్వామి వారి పంచాహ్నిక ధ్వజారోహణ తిరుకల్యాన బ్రహ్మోత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారిని తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వదించిన శ్రీ నంబి వేణుగోపాల కౌశిక.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కౌన్సిలర్ బొలుసాని శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు అడువాల లక్ష్మణ్, రేపల్లె హరికృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
శుక్రవారం I 01I మే I 2026

## కరీంనగర్‌లో పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఏడుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం గురువారం కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీసు కమీషనరేటు కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ నుండి ఎస్సై ఏ సత్యనారాయణ, సిఎస్బి నుండి ఎస్సై డి శ్రీనివాస్ , ఏ ఆర్ విభాగం నుండి సర్ధార్ భగవాన్ సింగ్, మానకొండూరు పోలీసు స్టేషన్ నుండి ఏఎస్సై ఖాజా జమాలుద్దీన్ , ఏఆర్ విభాగం నుండి ఏ ఆర్ ఎస్సై పి లక్షయ్య , కొత్తపల్లి పోలీసు స్టేషన్ నుండి ఏఎస్సై హెచ్ వెంకటరమణ , ఏఆర్ అట్టాచ్డ్ హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి లు పదవీ విరమణ పొందారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అడిషనల్ డీసీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన ఏడుగురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ ,సంక్షేమం కిరణ్ కుమార్ , కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ ఆర్ ఎస్సై తిరుపతి మరియు ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో వంగర కనకలక్ష్మీ అనే లబ్ధిదారుకు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. బిల్లుల విషయంలో ఆందోళన చెందవద్దన్నారు. దశల వారీ బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గోదారి తిరుపతి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు నోముల అనిల్ కుమార్, గోదారి రాజమల్లు, ఇనుకొండ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి

### అదనపు డీసీపీ రవి



**వరంగల్, అక్షిత బ్యూరో:** పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది సేవా కార్యక్రమాలకు సమయం కేటాయించాలని అదనపు డీసీపీ సూచించారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల శనివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్ స్పెక్టర్లు, రాజయ్య, జైపాల్, ఆర్.ఎస్.ఐ యాదయ్య, ఏ.ఎస్. ఐలు దాసరయ్య,బుచ్చయ్య, గోపాల్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ నరహరి వున్నారు.

ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపాలని. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని అదనపు డీసీపీ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు శ్రీనివాస్, సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర,ఆర్. ఐలు స్పర్జన్ రాజ్,సతీష్,శ్రీనివాస్, ఆర్.ఎస్. ఐ శ్రావణ్ కుమార్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కన్న తల్లిదండ్రులను వేదిస్తున్న కొడుకు,కోడలు

### ఆర్డీవోకు ఫిర్యాదు



**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల పట్టణం వాణీనగర్ కు చెందిన బట్టు శంకర్ (78) అనసూయ ( 74) అనే వృద్ధ తల్లిదండ్రులను అనారోగ్యంతో బాధ పడుతున్నప్పటికి , పోషించకుండా, కనికరం లేని కొడుకు హరీష్, కోడలు జయ లు ఇంట్లోంచి వెళ్లి పోవాలని తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదుకు ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం జిల్లా సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో వృద్ధ తల్లి బట్టు అనసూయ విలేకరులకు తన గోడు వినిపిస్తు రోధించారు. తాము కష్టార్జితంగా సంపాదించుకున్న ఆస్తులను అనుభవిస్తున్న కొడుకు హరీష్, కోడలు జయలు అస్తమా, షుగర్ రోగాలతో భాదపడుతున్న తండ్రి శంకర్ ను, తల్లి నైన మమ్మల్ని వైద్య ఖర్చులు కూడా పెట్టక, ఇల్లు ను అమ్ముకుంటానని మమ్మల్ని వెళ్లి పోవాలని తీవ్ర వేధింపులు, హింసలకు గురి చేస్తున్న కొడుకు, కోడలుపై చర్యలు తీసుకోవాలని, మా ఇంటిని, ముంబయి లో మేము కట్టుకున్న ఇల్లు ను మా పేరిట మార్పించాలని, వేధింపులకు గురి చేస్తున్న కొడుకు, కోడలును ఇంట్లోంచి వెళ్లగొట్టి మా స్వాధీనం చేయించాలని కొడుకు, కోడలు పై ఆర్డీవో కు ఫిర్యాదు చేశామని, సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని ఆవేదన వ్యక్తం చేసింది. వృద్ధ తల్లి అనసూయ వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్, వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షిద్దాం బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

### లింగాల తాసిల్దార్ బి వెంకటేష్






**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** ఆడపిల్లలు రక్షిద్దాం బాల్య వివాహాలు నిర్మూలిద్దామని లింగాల తహసిల్దార్ బి వెంకటేష్ అన్నారు. గురువారం లింగాల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 18సంవత్సరాల్లోపు ఆడపిల్లలకు .21 సంవత్సరాల్లోపు మగ పిల్లలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అని అన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే 2006 బాల్య వివాహాల నిషేధ చట్టం ప్రకారం లక్ష రూపాయలతో పాటు రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో బాలల హక్కులు కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఆడపిల్లలపై లైంగిక వేధింపులు పాల్పడితే ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణ కోసం181 అందుబాటులో ఉంటుందని అన్నారు. బాలల రక్షణ కోసం 1098 సమాచార ఇస్తే వెంటనే వారిని ఆపద నుండి రక్షించి ఆదుకుంటారని అన్నారు. గ్రామాల్లో పేద పిల్లల కోసం ప్రతి విషయంలో ఏ ఆపద వచ్చినా100 తెలియజేస్తే వెంటనే వారిని చేరదీసి సంబంధిత అధికారులకు తెలియజేస్తారని అన్నారు. 18 సంవత్సరాల్లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పిల్లలతో పనులు చేయించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్. ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ. సఖి సెంటర్ న్యాయవాది సరిత. హబ్బు కోఆర్డినేటర్ అనిత. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేస్ వర్కర్ ప్రమీల. సామాజిక కార్యకర్త శ్రీనివాస్. అంగన్వాడీ టీచర్లు గీతా రాధా పుష్పలత ఉమా కళావతి మంజుల మహమ్మద్ బి. సువర్ణ. స్వాతి. తోపాటు వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ దివస్‌గా

# మేడేను పాటిద్దాం




**యుద్ధ బారాలకు, నాలుగు లేబర్ కోడ్ చట్టాలకు వ్యతిరేకంగా అవిశ్రాంత పోరాటాలు కొనసాగిద్దాం**

**మామిడి సుధాకర్ టి.యు. సి.ఐ జిల్లా కమిటీ సభ్యులు**

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** ప్రపంచ కార్మిక వర్గ దీక్ష దినమైన 140 వ,మే డే ను యుద్ధ బారాలకు, నాలుగు లేబర్ కోడ్ చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గ దీక్షా దివస్ గా పాటిద్దాం అని టి యు సి ఐ ( ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ) జిల్లా కమిటీ సభ్యులు మామిడి సుధాకర్ అన్నారు.

తిరుమలగిరి మండల కేంద్రంలో 140వ, మే డేకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించి ఆయన మాట్లాడినారు. ఈ సందర్భంగా కామ్రేడ్ మామిడి సుధాకర్ మాట్లాడుతూ, సరిగ్గా 140 సంవత్సరాల క్రితం పని గంటల తగ్గింపు కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం, యజమానుల చెర నుండి బానిసల విముక్తి కోసం చికాగో కార్మికులు తమ రక్తాన్ని చిందించి కార్మిక హక్కులు సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఎనిమిది గంటల పని,ఎనిమిది గంటల విశ్రాంతి,ఎనిమిది గంటల కుటుంబ అవసరాలకు సమయాన్ని కేటాయించడం కోసం కార్మికులు సమ్మె సైరన్ మోగించి సాధించుకోవడం జరిగిందని అన్నారు. సరిగ్గా మళ్లీ 140 సంవత్సరాల తర్వాత ఇప్పుడు అవే హక్కుల కోసం భారతదేశంలో కార్మికులు కొట్లాడవలిసిన అవసరం ఏర్పడిందని ఆయన అన్నారు. నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చి, 27 కార్మిక చట్టాలను రద్దు చేయడం ద్వారా, కేంద్రంలోని బిజెపి ఫాసిస్టు మోడీ ప్రభుత్వం కార్మికవర్గ వ్యతిరేకిగా, కార్పొరేట్ దళారీ పెట్టుబడిదారులకు అనుకూల శక్తిగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఇరాన్ – అమెరికా యుద్ధ బూచిని చూపి సామాన్య ప్రజానీకం పై ధరల భారాన్ని మోపి, ప్రజలపై అదనపు భారాన్ని వేస్తుందని ఆయన ఆరోపించారు. అందుకే కార్మిక వర్గ దీక్ష దినమైన మేడేను నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, అనవసర యుద్ధ బారాలకు వ్యతిరేకంగా నిర్వహిద్దామని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన, వాడవాడల ఎర్రజెండాలను ఎగురవేసి కార్మిక పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల లక్ష్మన్న, టి యు సి ఐ డివిజన్ అధ్యక్షులు దర్శనం రమేష్, నాయకులు మజ్జిగ వెంకటేష్, శ్రీను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో

# రాజకీయాలు తగదు

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించారు. రోజుల తరబడి కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యపు కుప్పలను పరిశీలించిన ఆయన, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట పండించడం కంటే పండించిన ధాన్యాన్ని మార్కెట్‌లో అమ్ముకోవడం కష్టంగా మారిందని రైతులు వాపోయారు. వాతావరణ మార్పులతో తీవ్ర ఆందోళనలో ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి విషయంలో రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమే అయినా, ధాన్యం కొనుగోళ్లలో రాజకీయాలు చేయడం అనర్థమని అన్నారు. స్థానికంగా కాంగ్రెస్ నాయకులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించి, ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై జాయింట్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు.కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరిగినా, రైతులకు నష్టం కలిగినా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గర్దాస్ విక్రమ్, భోగారం సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోస బోయిన మల్లేశం, నాయకులు పున్న వెంకటేశం, బత్తుల వెంకటేష్, అమీర్ మందడి సాగర్ రెడ్డి, బద్దుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధమైన మార్గాల్లోనే

# దత్తత తీసుకోవాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**






**వరంగల్, అక్షిత బ్యూరో:** చైల్డ్ సేఫ్టీ వీక్ లో భాగంగా నర్సంపేట మండల పరిషత్ ఆఫీస్ లో దత్తత ఫాస్టర్ కేర్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య శారద హాజరై చట్ట విరుద్ధమైన దత్తతలు, బాలల అమ్మకం వంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నదని, ఇటువంటి ఘటనలు ఎవరి దృష్టికి వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ద్వారా జిల్లా బాలల పరిరక్షణ విభాగం దృష్టికి తీసుకు రావాలని కోరారు. దత్తతను చట్ట బద్ధమైన మార్గంలోనే స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీ.ఆర్.ఓ విజయలక్ష్మి, డీ.ఎం.హెచ్.ఓ సాంబాశివరావు, డీ.డబ్లు.ఓ రాజమణి,ఆర్.డీ.ఓ ఉమారాణి, ఎం.పీ.డీ.ఓ శ్రీనివాసరావు, డీ.సీ.పీ.ఓ ఉమా, ఏ. హెచ్. టీ. యూ ఇన్స్పెక్టర్ శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతోనే ప్రయాణం ప్రజల కోసమే నా సేవ

**గుడ్ మార్నింగ్ చౌటబెట్ల కార్యక్రమంలో భాగంగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్న కౌన్సిలర్ వంగ అనూష రాజశేఖర్ గౌడ్**



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మున్సిపల్ 13వ వార్డు చౌటబెట్ల సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్ వంగ అనూష రాజశేఖర్ గౌడ్ నడుంబిగించి ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నారు. 'గుడ్ మార్నింగ్ చౌటబెట్ల కార్యక్రమంలో భాగంగా వంగ అనూష రాజశేఖర్ గౌడ్ గడపగడపకూ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రేషన్, ఆసరా, పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా.. లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సందర్శించి పర్యవేక్షించారు. ఇప్పటికే ఇండ్లు మంజూరైన వారు పనులను మొదలుపెట్టాలని లబ్ధిదారులను కోరారు నిర్మాణ దశలో ఉన్నవారు పనులను వేగంగా పూర్తిచేయాలని సూచించారు. అర్హత కలిగి ఇళ్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతీఒక్కరికి ఇళ్లు అందుతాయన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ప్రజలను కంటిరెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో రాజకీయాలు తగదు

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించారు. రోజుల తరబడి కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యపు కుప్పలను పరిశీలించిన ఆయన, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట పండించడం కంటే పండించిన ధాన్యాన్ని మార్కెట్‌లో అమ్ముకోవడం కష్టంగా మారిందని రైతులు వాపోయారు. వాతావరణ మార్పులతో తీవ్ర ఆందోళనలో ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి విషయంలో రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమే అయినా, ధాన్యం కొనుగోళ్లలో రాజకీయాలు చేయడం అనర్థమని అన్నారు. స్థానికంగా కాంగ్రెస్ నాయకులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించి, ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై జాయింట్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు.కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరిగినా, రైతులకు నష్టం కలిగినా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గర్దాస్ విక్రమ్, భోగారం సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోస బోయిన మల్లేశం, నాయకులు పున్న వెంకటేశం, బత్తుల వెంకటేష్, అమీర్ మందడి సాగర్ రెడ్డి, బద్దుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ

### కలెక్టర్‌కు పర్యాటక శాఖ డైరీ అందజేత



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన హేమంత్ కేశవ్ పాటిల్ ని జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ని శాలువాతో సన్మానించి వారికి పర్యాటక శాఖ డైరీ ని జిల్లా పర్యాటక శాఖ అధికారి అందజేశారు. జిల్లాలో ఉన్న పర్యాటక రంగం గురించి సోమశిల దగ్గర ఉన్న టూరిజం బోటింగ్ గురించి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డిఓ బన్సీలాల్, ఎమ్మార్వో మాధవి, సోమశిల గ్రామ సర్పంచ్ కాటం వెంకట లక్ష్మి వెంకటస్వామి, రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ జానయ్య, సోమశిల జీపీఓ కురుమయ్య పాల్గొన్నారు.

## మే 5న కలెక్టరేట్ల వద్ద జరిగే సామూహిక నిరాహార దీక్షను విజయవంతం చేయండి : రావెళ్లలి



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ఉద్యోగ జేఏసీ పిలుపుమేరకు మే 5న అన్ని కలెక్టరేట్ల వద్ద జరిగే సామూహిక నిరాహార దీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అన్నారు. గురువారం తిరుమలగిరి పెన్షనర్స్ భవన్లో సంకేపల్లి విటల్ రెడ్డి అధ్యక్షతన ఏప్రిల్ మాసపు సామూహిక జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఇటీవల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సీతారామయ్యను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2వ పిఆర్సీ అమలులో తీవ్ర జాప్యం జరుగుతుందని, దేశంలో తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అత్యధికంగా 5 డిఏలు పెండింగ్లో ఉన్నాయని, మార్చి 2024 నుండి రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ రాక ఇప్పటికే 56 మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంప్లాయిస్ హెల్త్ కార్డు విధివిధానాల రూపొందించి వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి రాంబాబు, ప్రధాన కార్యదర్శి డి శ్యాంసుందర్ రెడ్డి, కార్యదర్శులు ఎం పద్మారెడ్డి, ఎస్ నర్సయ్య, కె వెంకట్ రెడ్డి, మండల శాఖ కార్యదర్శి బన్వరి నర్సయ్య, టి నారాయణ, కె యాదయ్య, కె బిక్షం, బి సోమనారాయణ, కె విజయేందర్ రెడ్డి, ఎస్ నర్సిరెడ్డి, ఉప్పల మల్లయ్య, ఎస్ సత్తిరెడ్డి, వి పద్మమ్మ, కె రాములు, కె రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి పనుల్లో విద్యుత్ శాఖ పాత్ర కీలకం



### మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్


**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగర అభివృద్ధి పనుల్లో విద్యుత్ శాఖ పాత్ర కీలకమని, పెండింగ్‌లో ఉన్న పనుల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం విద్యుత్ శాఖ అధికారులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సమావేశంలో పెండింగ్ లో ఉన్నపోల్స్ షిఫ్టింగ్ పనలు, అవసరమైన చోట కొత్త ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు. పలు చోట్ల ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ల పవర్ లోడ్ తగ్గించుట, నగరపాలక సంస్థ విద్యుత్ వినియోగంలో తలెత్తుతున్న సమస్యలు తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ శాఖ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో తనిఖీలు చేపట్టి విద్యుత్ వినియోగంలో సమస్యలను పరిష్కరించాలన్నారు. నగరలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన టాన్స్ ఫార్మర్లకు అధికంగా ఉన్న పవర్ లోడ్ ను నియంత్రింత్తై చార్జీల భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగంలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ ద్వారా నూతనంగా నిర్మాణం చేస్తున్న లైబ్రరీ బిల్డింగ్, ఐసీసీసీ బిల్డింగ్, కాశ్మీర్ గడ్డ రైతుబజారు తదితర ప్రాంతాల్లో నూతన ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్లు త్వరగా ఇచ్చేలా నగరపాలక సంస్థ, విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నగర వ్యాప్తంగా ఇతర అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలను తరలించాలన్నారు. చాలా రోజులుగా పోల్స్ తరలింపు పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో చెట్ల కొమ్మలు నరికేసే సమయంలో నగరపాలక సంస్థ కు సమాచారం తప్పక అందించాలన్నారు. చెట్లను నరికి రోడ్ల పై వదిలేస్తే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, డీఈ అరుణ్, ఏఈ గఫూర్, విద్యుత్ శాఖ ఎస్ఈ రవీంధర్, ఈఈ రాజం, ఏఈ లావణ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దేహ దానంతో భావి వైద్యులకు వైద్యవిద్యా బోధన

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్, నిజాంపురా చార్బౌలి నివాసి దేశరాజు సత్యనారాయణ ప్రసాద్ రిటైర్డ్ ఉపాధ్యాయులు 73 గురువారం మరణించగా, వారి సతీమణి సర్వ లక్ష్మి,, కుమార్తెలు మధులత, భార్గవి, తమ్ముడు మురళి క్రిష్ణ సహకారంతో, గతంలోనే దేహ దాన అంగీకారం పత్రం రాసి ఇచ్చియున్నందున వారి కోరిక మేరకు, సమాజ హితం కోరి, నేత్ర,దేహ దానానికి ముందుకు రాగా... తెలంగాణ నేత్ర అవయవ, శరీర దాతల అసోసియేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వారిదేహాన్ని వైద్య విద్యా నిమిత్తం, కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యా,కీ అనాటమీ విభాగపతి డాక్టర్ శశికాంత కు అనాటమీ సిబ్బంది ప్రేమ కుమార్, యాదగిరి, ప్రణయ్ కు దేహాన్ని అప్పగించారు.

వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది నేత్ర సేకరణ నిపుణులూ ఆర్ ప్రసాద్ నరేందర్ తో నేత్ర సేకరణ నేత్రదానం కూడా చేయనైనది, మృతుడు సత్యనారాయణ ప్రసాద్ నేత్రదానముతో ఇద్దరి అందులకు చూపునిచ్చిన వాడైనాడనీ జీవించినంత కాలం విద్యార్థులకు బోధించి.. మరణిస్తూ కూడా తన దేహ దానం



తో భావి వైద్యులకు మెడికల్ చదువులకు, సర్జరీకి,శాస్త్ర పరిశోధనకు ఉపయోగపడ్డాడనీ. మరణానంతరం నేత్ర శరీర దానం చేసి, మన సామాజిక బాధ్యత నెరవేర్చుకుందాం!అని అసోసియేషన్ ప్రతినిదులు అన్నారు.

వివరాలకు.. 8790548706,9490733650, 8340892985 సెల్ నంబర్లను సంప్రదించాల్సిందిగా కోరినారు

ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు వేణు ఆనంద్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## అమృత్ పథకం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ వినోద్ కుమార్



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తిలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ అమృత్ పథకంలో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ, నర్సింగాయపల్లి ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులతోకలిసి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదేవిధంగా, వనపర్తి పట్టణంలోని నర్సరీని పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. వేసవి కాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని సూచించారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


# జాతీయ పత్రిక
# ‘అక్షిత న్యూస్’ ఎఫెక్ట్

### బైంసా ఎలక్ట్రికల్ కార్యాలయ బోర్డుపై జిల్లా పేరు మార్పు

### వార్తతో అప్రమత్తమైన అధికారులు -- “ఆదిలాబాద్” స్థానంలో “నిర్మల్” పేరుతో కొత్త బోర్డు ఏర్పాటు

**నిర్మల్, ఏప్రిల్ 30 (అక్షిత బ్యూరో):** జాతీయ పత్రిక అక్షిత తెలుగు న్యూస్ డైలీలో ప్రచురితమైన కథనం ప్రభావంతో బైంసా సబ్ ఎలక్ట్రికల్ రెవెన్యూ కార్యాలయంలో ఉన్న పాత బోర్డును అధికారులు సవరించారు.








జిల్లా మారినా బోర్డు మాత్రం పాతదే...

బైంసా సబ్ ఎలక్ట్రికల్ కార్యాలయంలో నిర్లక్ష్యం బహిర్గతం

నిర్మల్ జిల్లాగా మారినప్పటికీ ‘ఆదిలాబాద్’ పేరుతోనే కొనసాగుతున్న కార్యాలయ బోర్డు

అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

... కార్యాలయంలో మాత్రం పాత పేర్లు అలాగే కొనసాగుతున్నాయి. ఇది కేవలం ఒక బోర్డు సమస్య కాకుండా, ప్రభుత్వ వ్యవస్థలో ఉన్న అలసత్వానికి నిదర్శనమని ప్రజలు భావిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, బోర్డును “నిర్మల్ జిల్లా, బైంసా”గా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఇలాంటి నిర్లక్ష్యాన్ని సరిదిద్దుతారా లేదా అనేది చూడాలి.

అక్షిత 30 Apr 2026 - Page 3

జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం బైంసా ప్రాంతం నిర్మల్ జిల్లాలోకి చేరినప్పటికీ, కార్యాలయ బోర్డుపై “ఆదిలాబాద్ జిల్లా” పేరుతోనే కొనసాగుతున్న విషయం ఇటీవల జాతీయ పత్రిక అక్షిత న్యూస్ “జిల్లా మారినా బోర్డు మాత్రం పాతదే... బైంసా సబ్ ఎలక్ట్రికల్ కార్యాలయంలో నిర్లక్ష్యం బహిర్గతం” అనే శీర్షికతో వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ వార్తపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవడంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించారు. కార్యాలయ బోర్డును సరిదిద్దుతూ, “నిర్మల్ జిల్లా” పేరుతో కొత్త బోర్డును ఏర్పాటు చేశారు.

మీడియా కథనంతో స్పందించిన అధికారుల చర్యలను స్థానికులు స్వాగతిస్తూ, సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జాతీయ పత్రిక పాత్రను అభినందించారు. ఇకపై ఇలాంటి నిర్లక్ష్యాలు పునరావృతం కాకుండా అధికారులు పర్యవేక్షణను పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

## పెన్షనర్ల జిపిఎఫ్ చెల్లింపులు పూర్తికాలేదు





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** 2025 అక్టోబర్ వరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సమర్పించిన జిపిఎఫ్ బిల్లుల చెల్లింపులు పూర్తిఅయినట్లు ప్రభుత్వం చేస్తున్న ప్రచారం లో ప్రచారం తప్ప వాస్తవాలకు చాలా దూరంగా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య ప్రధాన కార్యదర్శి రాయల రవి కుమార్ నేడొక ప్రకటనలొ తెలిపారు. ఖమ్మం జిల్లాలో 2025 అక్టోబర్ లోపల జిపిఎఫ్ బిల్లులు సమర్పించిన పెన్షనర్లు తమ జిపిఎఫ్ నిధులు జమ అవుతాయనుకున్న వారి ఆశలు అడియాశలయ్యాయని ఎస్జిపిఏటి జిల్లా నాయకులు తమ ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేసారు. 2025 అక్టోబర్ కు ముందుగానే మా జిపిఎఫ్ బిల్లులు సమర్పించామని అయినా మా జిపిఎఫ్ బకాయిలు జమకాలేదని పెన్షనర్లు ఆవేదన చెందుతున్నారని సంఘ నాయకులు తమ ప్రకటనలో తెలిపారు

ప్రతినెలా పెన్షనర్ల బకాయిలు కోసం వందల కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పే ప్రకటనలకు ఆచరణలో పొంతనకుదరటం లేదని పరిశపుల్లయ్య రాయలరవికుమార్ తమప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల బకాయిలను సత్వరం చెల్లించి ఆదుకోవాలనే చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటే ఇప్పటికైనా 2025 అక్టోబర్ లోగా ఉన్న జిపిఎఫ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) ఖమ్మం జిల్లా శాఖ డిమాండ్ చేస్తున్నదని పరిశపుల్లయ్య రాయల రవికుమార్ తమ ప్రకటనలో తెలిపారు.

## మే 11 నుండి విద్యా శాఖ వారోత్సవాలు జరుపుకోవాలి

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్

**వనపర్తి అక్షిత ప్రతినిధి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మే 11వ తేదీ నుంచి నిర్వహించనున్న విద్యా శాఖ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేసేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యాశాఖ వారోత్సవాలపై గురువారం హైదరాబాదు నుండి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ముందుగా ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా విద్యాశాఖలో అమలు అవుతున్న కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంప్‌ల నిర్వహణతో పాటు, పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక రెమెడియల్ తరగతులను నిర్వహించాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం ‘బడి బాట’ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సకల మౌలిక సదుపాయాలు, ఫర్నిచర్ ఉండి విద్యార్థులు లేని పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. టీ జి




ఈడబ్ల్యుఐడీసీ ఆధ్వర్యంలో పాఠశాలల్లో జరుగుతున్న సివిల్ పనుల పురోగతిని స్థితిగతులను సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మే 11వ తేదీ నుంచి నిర్వహించనున్న విద్యా వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యాశాఖ వారోత్సవాల్లో భాగంగా బడిబాట, పదో తరగతి, ఇంటర్ ఫెయిల్ అయిన వారికి విద్యార్థులకు రెమెడియల్ తరగతులు నిర్వహించాలని, ఉత్తీర్ణత శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా సర్పంచులు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు అందరికీ నియోజకవర్గస్థాయిలో విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించే అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ బి వి ఆర్ ఆర్ విద్యార్థుల విజయభేరి





**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం ఉల్లంకొండ గ్రామ సమీపంలో వెలిసిన రాజా బహుదూర్ వెంకట్రాంరెడ్డి హై స్కూల్ విద్యార్థుల 10 పరీక్ష ఫలితాల్లో విజయభేరి మోగించారు. బుధవారం విడుదలైన పది ఫలితాలలో పాఠశాలకు చెందిన కమ్మరి మణికంఠచారి 564 -94% శాతం మార్పులతో కె. ప్రణవీ రెడ్డి 555 మార్కులతో ఎస్ చిన్నకృష్ణ యాదవ్ 547 ఈ విధంగా 93 మందికి 93 మంది విద్యార్థులు 100% శాతం ఫలితాలతో జిల్లా ర్యాంకులు సాధించారు. 67% విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. పాఠశాల కన్వీనర్ గిరిధర్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ హైమాదేవి, మేనేజర్ సుధాకర్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఇంత మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి ఎంతో ఉందని వారు అన్నారు.

## భైంసాలో 2బిహెచ్‌కే గృహాల పరిశీలన

### పారిశుద్ధ్యం, విద్యుత్ పనులు త్వరగా పూర్తి చేయాలి: సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ ఆదేశం



**నిర్మల్ అక్షిత బ్యూరో:** భైంసా పట్టణంలోని 2బిహెచ్‌కే గృహాలను సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గృహాల నిర్మాణం, సదుపాయాల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.

సందర్శనలో భాగంగా గృహాల పరిసరాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించిన ఆయన, మిగిలి ఉన్న విద్యుత్ పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులకు ఇళ్లను త్వరగా అందించేందుకు పనుల్లో వేగం పెంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సునీల్ కుమార్, భైంసా మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆర్. సంతోష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## దత్తత సహాయ కేంద్రం ప్రారంభం

**చట్ట విరుద్ధ దత్తతలను ప్రోత్సహించడం నేరం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, అక్షిత బ్యూరో;** దత్తత గురించిన సమాచారం తెలుపడం, అనుమానాలను నివృత్తి చేయడం కోసం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దత్తత సహాయ కేంద్రాన్ని కలెక్టర్ సత్యశారద ప్రారంబించారు. ఈ కేంద్రం ప్రతీ సోమవారం ప్రజావాణి రోజు పని చేస్తుందని తెలిపారు. చట్ట విరుద్ధమైన దత్తతలను ప్రోత్సహంచడం నేరమని వాటిని అరికట్టెందుకు జిల్లా యంత్రాంగం అంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ సంధ్యారాణి,అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ వై. వి. గణేష్,డీ ఆర్వో విజయలక్ష్మి, డీ డబ్లుఓ రాజమణి, డీసీపీవో ఉమా తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట శాస్త్రవేత్తలు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించాలని సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వి.శ్రీధర్ సూచించారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం క్రింద దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామ రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ లో ఉన్న వరి పంట రకాలు, వ్యవసాయ యూనివర్సిటీ వరి రకాల సాగు గురించి రైతులకు తెలిపారు. ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ టి. హిమబిందు మాట్లాడుతూ రైతులు పంటమార్పిడి ఆవశ్యకతను గుర్తించాలని రైతులకు వివరించారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల గురించి, పంట వైవిధ్వాకరణ, పండ్లు కూరగాయలు సాగు, నీటి పొదుపు పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. మిర్యాలగూడ ఉద్యాన అధికారి షేక్ నసీమ మాట్లాడుతూ ఉద్యాన శాఖ రైతులకు ఆయిల్ ఫామ్ తదితర తోటల పెంపకం, అందిస్తున్న సబ్సిడీలు, పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి ఎన్.బాలకృష్ణ, ఎఇఓ సైదులు వ్యవసాయ శాఖ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కొండ్రపోల్ సర్పంచ్ పి.రాధరామలింగయ్య, దిలావర్పూర్ సర్పంచ్ బి.సైదులు లు మాట్లాడుతూ శాస్త్రవేత్తల అవగాహన కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడిందని రైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని సూచించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఎఇఓ సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం.మట్టారెడ్డి, శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీధర్, టి.హిమబిందు ఆదర్శ రైతులు కొడాలి ప్రభాకర్, రమణ, మొత్తం 85 మంది రైతులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవాలి

**అదనపు కలెక్టర్ వినోద్ కుమార్**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వినోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం పెద్దమందడి మండల పరిధిలో పర్యటించిన అదనపు కలెక్టర్, జగత్పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పౌర హక్కుల దినం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పౌర హక్కుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ కీలక సూచనలు చేశారు. ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకొని సమాజ అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు. అనంతరం ఆయన మణిగిల్ల, చిన్నమందడి, వెల్టూర్, పెద్దమందడి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో ధాన్యం నిర్వహణపై ఆరా తీసి, రిజిస్టర్లు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా వేగవంతంగా నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం స్వీకరణలో నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందిగా సూచించారు.

**పెట్రోల్ బంక్‌ల పరిశీలన**

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ క్షేత్ర స్థాయిలో ఇంధన సరఫరా పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా కొత్తకోట వెల్టూరు ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులను ఆయన తనిఖీ చేశారు. పెట్రోల్ బంకుల్లో నిల్వలు, సరఫరా విధానం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇంధన సరఫరా నిరంతరం కొనసాగాలని డీలర్లకు సూచించారు. అలాగే, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, పారదర్శకంగా ఇంధన విక్రయాలు నిర్వహించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని డీలర్లకు కీలక సూచనలు చేశారు. డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, తహసీల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో పరిణత, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

**పాఠశాలలో మౌలిక వసతుల**

## కల్పనకు దృష్టి సారించాలి





**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:** విద్యా శాఖ కార్యదర్శి మొగితా రాణ ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలనీ రాష్ట విద్యా శాఖ కార్యదర్శి మోగిత రాణ అన్నారు. గురువారం హైదరాబాదు నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులతో పాఠశాలలో మౌళిక వసతుల కల్పన, అకాడమిక్ ప్యానెల్ విజిత్, ప్రి ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన వసతుల కల్పన అధార్/అపార్ యూ డ్రెయిన్ పురోగతి బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణ పురోగతి కస్తూరిబా గాంధి, ఆదర్శ పాఠశాలల విద్యార్థులు ఎస్ ఎస్ సి,ఇంటర్ తప్పిన విద్యార్థులకు కోచింగ్, ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా విద్యా శాఖ వారోత్సవాలు నిర్వహణ పై విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత కలెక్టరేట్ భవనంలోని విడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్,కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మట్ తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ డబ్ల్యు ఐ డి సి ఇనిజినిరింగ్ అద్వర్యంలో పాఠశాలలో చేపడ్తున్న మౌళిక వసతుల పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 88 ప్రి ప్రైమరీ పాఠశాలలా ఏర్పాటుకు ప్రతి పాదనలు పంపించడం జరిగిందన్నారు. ప్రి ప్రైమరి పాఠశాలలోఅవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కస్తూరిబా గాంధి విద్యాలయాలు,ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీకి సన్నద్ధం కొరకు కోచింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా విద్యా శాఖ వారోత్సవాలను మే 11 నుండి పకడ్బందిగా నిర్వహిస్తామని తెలిపారు. వారోత్సవాలలో భాగంగా పాఠశాలల్లో అదనపు గదులు, మౌలిక వసతుల పనులు చేపడ్తమాన్నారు. విద్యార్థులకు కోచింగ్ ఏర్పాటు చేయడం సర్పంచ్, కౌన్సిలర్లతో వర్క్ షాప్ నిర్వహించడం జయ శంకర్ బడి బాట కార్యక్రమాలను పకడ్బందిగా చేపడ్తమన్నార. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారులు, తడి తరులు పాల్గొన్నారు.

**మే3న జరగనున్న హిందూ సమ్మేళనం**

## సభ జయప్రదం చేయండి



**భద్రాచలం (అక్షిత ప్రతినిధి):** తక్షణ అయోధ్యగా విరజిల్లిన భద్రాచలం లో ప్రభుత్వజూనియర్ కళాశాల మైదానంలో మే 3న ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న “హిందూ సమ్మేళనం”లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,భద్రాచలం, సారపాక (సాకేతపురి), దుమ్ముగూడెం పరిసర ప్రాంత ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని హిందూ సమ్మేళనం నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో నేడు భద్రాచలం పట్టణంలోని తెలంగాణ టూరిజం హోటల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు..

గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో హిందూ సమ్మేళనం ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, “గడప లోపల కులం... గడప దాటితే మనమంతా హిందువులం!” అనే నినాదంతో ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో ఉన్న భేదాలను పక్కన పెట్టి, ఐక్యంగా నిలబడే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేర్చడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఈ సమ్మేళనం చారిత్రాత్మకంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ శివనాగస్వామి మాట్లాడుతూ, హిందూ సమాజంలో ఐక్యతను పెంపొందించడం, ధార్మిక, సాంస్కృతిక విలువలను రక్షించడం ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని వివరించారు. భిన్నతలు ఉన్నా మనమంతా ఒకటే అన్న భావనతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం భద్రాచలం నగర ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.వి. సుబ్రహ్మణ్యం, కోశాధికారి నాగభూషణ శాస్త్రి, కుంజా సంతోష్, గోపి కిషోర్, ఎ. శ్రీనివాస రెడ్డి, సిద్ధార్థ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.